GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
T MEDIA
సామాజికం... ప్రజల పక్షం
ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట
ఆదివారం 22 సెప్టెంబర్, 2024
పేజీలు 4

# అమెరికా, జపాన్ పర్యటనకు డిప్యూటీ సీఎం భట్టి



**టీ మీడియా, సెప్టెంబర్ 21 ,హైదరాబాద్:**
తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, అధికారుల బృందం అమెరికా, జపాన్ పర్యటనకు బయల్దేరింది. ఈ పర్యటన ఈ నెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు కొనసాగనుంది. కాగా, మైనింగ్, గ్రీన్ పవర్ రంగాలకు సంబంధించిన అంతర్జాతీయ ఎక్స్‌పోతో పాటు ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాలను డిప్యూటీ సీఎం సందర్శించి పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు.

**డిప్యూటీ సీఎం పర్యటన ఇలా౦**

%ఈ నెల 24, 25 తేదీల్లో అమెరికాలోని లాస్ వెగాస్ లో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ మైనింగ్ ఎక్స్ పోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని.. వివిధ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో చర్చలు జరుపనున్నారు. ఆ తరువాత తదుపరి హెూవర్ డ్యామ్‌ను సందర్శిస్తారు.26న లాస్ ఏంజెల్స్ చేరుకుంటారు.27న ఎడ్వర్డ్స్ %�d% శాన్‌బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థను పరిశీలిస్తారు.28న పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశం అవుతారు.29న జపాన్ దేశంలోని టోక్యోకి చేరుకుంటారు.30న స్థానిక దౌత్యవేత్త ఏర్పాటు చేసిన విందులో పాల్గొని%ా% అనంతరం పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు.అక్టోబర్ 1న పెట్టుబడిదారులతో వ్యక్తిగత సమావేశం నిర్వహించి, అనంతరం యమాన్షి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను సందర్శిస్తారు.అక్టోబరు 2న తోషిబా, కవాసకి ప్రధాన కార్యాలయాలను సందర్శించి ఒసాకా చేరుకుంటారు.అక్టోబర్ 3న పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, అక్టోబర్ 4న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

### ఇబ్బంది పడుతున్న ప్రజలు

# సర్వర్ "డౌన్"

## మీసేవ కేంద్రంలో మోరాయిస్తున్న కంప్యూటర్లు

**టీ మీడియా, సెప్టెంబర్ 21 ,నల్గొండ**
:కొద్ది రోజులుగా జిల్లాలోని మీసేవ కేంద్రాల సేవలకు అంతరాయం కలుగుతోంది. కేంద్రాల్లోని కంప్యూటర్లు మొరాయిస్తున్నాయి. ప్రస్తుతం ఏ ధ్రువీకరణ పత్రం కావాలన్న మీసేవ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైతులకు ధరణికి విద్యార్థులకు కులం, ఆదాయ సర్టిఫికెట్లకు సంబంధించి మీసేవ ద్వారానే అంద జేస్తుంటారు. మీసేవలో సైతం సుమారు 350 రకాలకు పైగా సేవ లు అందిస్తున్నారు. కొద్దిరోజులుగా సర్వర్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కార్మిక కార్డుల కోసం అనేక మంది దరఖాస్తు చేసుకోగా, ధ్రువీకరణ పత్రాలు రావడం లేదు. సర్వర్ ఓపెన్ అయి దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధిత కార్యాలయాల్లో చూపడం లేదు. జిల్లాలో మొత్తం 138 మీసేవ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ కేంద్రాలు 3, టీజీటీఎస్ కేంద్రాలు 121, టీజీ ఆన్లైన్ కేంద్రాలు 14 వరకు ఉన్నాయి.

**రిజెక్ట్ అవుతున్న అర్జీలు..**

జిల్లా కేంద్రంలోని కొన్ని మీసేవ కేంద్రాల్లో వెబ్ సైట్స్ ఓపెన్ కావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. ఈ మేరకు తహసీల్దార్లు, మీసేవ నిర్వాహకులకు గత వారానికి పైగా ఆన్లైన్లో సమర్పించిన అర్జీలు సర్వర్ ప్రాబ్లమ్ వల్ల చూపడం లేదని, ఆ సమయంలో సమర్పించిన దరఖాస్తు లను మరోసారి ఆన్లైన్ చేయాలని తహసీల్దార్ కార్యాలయాల నుంచి మీసేవ కేంద్రాలకే



సమాచారం వస్తుంది. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటే ఒక్కో ధ్రువీకరణ పత్రానికి డబ్బు చెల్లించాల్సి వస్తుందని బాధితులు వాపోతున్నారు. కాగా, కొందరు దరఖాస్తుదారులకు మీసేవ సెంటర్ నుంచి మీ దరఖాస్తు సర్వర్ డౌన్ వల్ల కనిపించడం లేదని,

మిగతా 4లో...

**రెండవసారి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు: రాజశేఖర్ (మీ సేవ ఏవో)**

సర్వర్ సమస్య వల్ల మీసేవ కేంద్రాలలో కొన్ని దరఖాస్తులు ఆన్లైన్లో కనిపించడం లేదు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్య. త్వరలోనే పరిష్కారం అవుతుంది. దరఖాస్తుదారుడు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు సమస్య ఉన్న ఈ వారం రోజులు దరఖాస్తు చేసిన దరఖాస్తులు తాసిల్దారి కార్యాలయంలో కనిపించడం లేదు. మీసేవ కేంద్రాలలో ఉన్న అటాచ్మెంట్స్ తిరిగి మళ్లీ సంబంధిత కార్యాలయాలకు పంపిస్తారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే ఈడిఎం (ఈ డిస్ట్రిక్ట్ మనేజర్) కి కాల్ చేయండి. వాళ్లతో ఈడియం మాట్లాడతారు. ప్రతి మీసేవ సెంటర్లో ఈడీఎం నెంబర్ డిస్ప్ చేసి ఉంటుంది.

# వలస గ్రామాలకు కాలినడకన వైద్య బృందం..

**టీ మీడియా, సెప్టెంబర్ 21, అశ్వారావుపేట ప్రతినిధి:**
అన్నపురెడ్డిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట వైద్య సిబ్బంది శాంతినగర్ గ్రామ శివారు లో ఉన్నా అటవీ ప్రాంత వలస గుత్తి కోయ గ్రామాన్ని కాలినడకన 7.కిలోమీటర్లు వెళ్లి వైద్య సేవలు అందించారు ఈ బృందంలో జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ చైతన్య ,ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రియాంక వైద్య సేవలు అందించి జ్వర పిడుతులను పరీక్షించి మందులు పంపిణి చేశారు గర్భిణీలను,చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితులను చూసి వారికి ఆరోగ్య విద్య బోధ చేసారు డాక్టర్ చైతన్య మాట్లాడుతూ

ప్రతి గర్భిణి స్త్రీ ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పేరు నమోదు చేయించుకొని వైద్య సేవలు పొందాలని తెలియజేశారు సాధరణ కాన్పులు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేస్తారని అలాగే ఏదైన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ లు ఉన్నట్లయితే రామవరం ఎం.సి.హెచ్ సెంటర్లో వైద్య సేవలు పొందవచ్చునని తెలియజేశారు గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నివారించేందుకు 6 నెలలపాటు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని తద్వారా రక్తహీనత నుండి బయటపడవచ్చు అని కాన్పు సుఖ వంతం అవుతుందని తెలియజేశారు

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగవలెనని దోమ కాటు నుండి రక్షించుకోవాలని వలస



గిరిజన ప్రాంతాలలో మలేరియా, డెంగ్యూ,జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందువలన ఎవరికైనా జ్వరం ఉన్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట నందు సంప్రదించవలెనని జ్వరం ఉన్నా ప్రతి ఒక్కరు రక్తపరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి,డాక్టర్ ప్రియాంక,రాంప్రసాద్ హెచ్.ఈ. ఓ,ప్రకాష్ హెల్త్ సూపర్వైజర్, ప్రేమలత ఏ.ఎన్.ఎం,రాందాస్ హెల్త్ అసిస్టెంట్,నాగరాజు 102 వెహికల్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






# వ్యవసాయక్షేత్రాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె

**టీ మీడియా, సెప్టెంబర్ 21 ,అశ్వారావుపేట** ప్రతినిధి : అశ్వారావు పేట మండలం మల్ళాయిగూడెం, పండువారిగూడెం,దిబ్బగూడెం రామన్నగూడెం తదితర గ్రామాలలో నాబార్డు పకృతి వ్యవసాయం ద్వారా పలువురు రైతులు సాగు చేస్తున్న కొన్నిరకాల పంటలను పరిశీలించిన అనంతరం ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన సదస్సు నిర్వహించి కెమికల్స్ ఉపయోగించకుండా పకృతి ఆధారంగా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించటానికి14 రకాల జీవ రసాయనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను నాబార్డ్ ప్రతినిధులు రైతులకు వివరించారు అలాగే అక్కడ నెలకొల్పబడే జీవ వనరుల కేంద్రం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కెమికల్స్ లేకుండా ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి తప్పకుండా అవసరమైన వసతులతో పాటు తోడ్పాటు అందిస్తానని నాణ్యమైన ఉత్పత్తులను అందించి వ్యవసాయ అభివృద్ధికి నాబార్డు సంస్థ కృషి చేసి రైతుల మన్ననలు ఎ ా ం ద ా ల ని తె లి య ం జే శా ర ం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబం, జూవల్లి ప్రమోద్, మొగల్లపు చెన్నకేశవులు,ఫణి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతులు,నాబార్డ్ డి.ఎం. సంపత్ కుమార్,ఏ.వో.శివ కృష్ణ,ఏ.ఈ.ఓ షాకీర్ భాషా, సాయి,సెక్రటరీ శ్రీకాంత్,సతీష్ కుమార్,కొర్రి మల్లయ్య,దారా ప్రసాద్,పి.వెంకటేశ్వరరావు,పి.శ్రీనివాసరావు,చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.







## ఇది ప్రభుత్వ పాఠశాల దుస్థితి

**టీ మీడియా, సెప్టెంబర్ 20, కరకగూడెం ప్రతినిధి:**
కరకగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పరిసరాలను గమనించినట్లయితే అడవిని తలపిస్తుంది వర్షాకాలం కావడంతో ప్రాంగణమంతా విపరీతమైన గడ్డి మొలిచి సాయంకాలం ఆటలాడుకోవడానికి కూడా ఇబ్బందికరంగా మారుతుంది అసలే వర్షాకాలం ఆపైన సీజనల్ వ్యాధులు విస్తరిస్తుండడంతో విపరీతమైన దోమలు పెరిగి అవి విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రభావం చూపి అవకాశం ఉంది పాములు తేళ్లు విద్యాలయం లోకి వచ్చే అవకాశం ఉంది గనుక అధికారులు తక్షణమేస్పందించి చెట్లను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేసి ఆటల స్థలానికి అనువుగా మార్చి పచ్చదనాన్ని కాపాడాలని గ్రామస్తులు విద్యార్థులు కోరనైనది.



## పార్థివ దేహానికి నివాళి అర్పించిన రేగా

**టీ మీడియా, సెప్టెంబర్ 20, కరకగూడెం ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం గ్రామానికి చెందిన బైరిశెట్టి సత్యనారాయణ (మొత్తం శెట్టి) అనారోగ్యముతో తెల్లవారుజామున మృతిచెందగా సమాచారం అందుకున్న భద్రాది కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతిని తెలియజేసి ఓదార్చారు .ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రావుల సోమయ్య , బుడగం రాము, మాజీసర్పంచ్ రామనాథం,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం

**టీ మీడియా, సెప్టెంబర్ 20, ఖమ్మం రూరల్ :**
ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుద్దేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారమూ కొనసాగింది.



ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్

**టీ మీడియా, సెప్టెంబర్ 21, కొణిజర్ల :**
కొణిజర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఈసం లోకేష్ (45) అనే హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వతిస్తున్నాడు . ఈ క్రమంలోనే శుక్రవారం రాత్రి విధులకు హాజరైనాడు శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితికి చేరుకోవడంతో తోటి సిబ్బంది సీపీఐర్ చేసిన తనని కాపాడలేకపోయాను సిబ్బంది తెలిపారు. అన్న సేవ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు కి విషయం తెలియడంతో పోలీస్ స్టేషన్ ఒచ్చి ఈసం లోకేష్ మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రైతులు తమ ఖాతాలను కేవైసీ చేయించుకోవాలి

### - సోసైటీ చైర్మన్



**టీ మీడియా, సెప్టెంబర్ 21,కారేపల్లి :**
రైతు సోదరులు తమ రుణాలను తప్పని సరిగా రెన్యూవల్స్ చేసుకోవాలని కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సోసైటీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెన్యూవల్స్ కు రుణమాఫీతో సంబంధం లేదన్నారు. రుణమాఫీ అయినవారు రెన్యూవల్ చేయించుకుంటేనే మాఫీ పైకం ఇస్తున్నట్లు తెలిపారు. రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ 3శాతం వస్తుందన్నారు.కారేపల్లి సోసైటీలో ఇప్పటి వరకు 1310 మంది రైతులకు రూ.5.13 కోట్లు రుణమాఫీ అయిందన్నారు. మాఫీ అయిన రైతులు రెన్యూవల్స్ చేయించుకోని తిరిగి రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. సోసైటీలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రస్తుతం 20.20.0.13, డీఏపీ, 14.35.14, యూరియా, 28.28.0 ఉన్నాయన్నారు. రైతు సోదరులు సోసైటీ ద్వారా లభిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సోసైటీలోని ఖాతాలకు కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులోని పేరు, సోసైటీలో ని పేరు ఒకే విధంగా ఉంటేనే రుణమాఫీ వస్తుందని దీనికి రైతులు తమ కలర్ ఆధార్ కార్డులు సోసైటీలో సమర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, డేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, ఇల్లంగి పాప, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా

## సాయి వాసవి భజన బృందం

### -జిల్లా కలెక్టర్ కు 14 వేల రూపాయలు చెక్కు

**టీ మీడియా, సెప్టెంబర్21 వైరా:**
ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలకు పెద్ద ఎత్తున ప్రజలకు నష్టం జరిగింది. వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ నేను నా ఖమ్మం కోసం అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది.అందులో భాగంగా వైరాలోని శ్రీ సాయి వాసవి భజన బృందం పద్నాలుగు వేల రూపాయల చెక్కును శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి శ్రీ సాయి వాసవి భజన బృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి భజన బృందం అధ్యక్షులు నూకల అన్నపూర్ణ, వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత నందిగామ ,సుజాత, గజ్జల మణి, రాయల విజయలక్ష్మి, మిట్టపల్లి సుధా సంగిశెట్టి గోమతి పాల్గొన్నారు.



## ముదిగొండ తహశీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

### తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడు "కొండా లక్ష్మణ్ బాపూజీ " - ముదిగొండ తహశీల్దార్ సునిత ఎల్జిబెత్

**టీ మీడియా, సెప్టెంబర్ 21, ముదిగొండ :**
ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను తహశీల్దార్ సునిత ఎల్జిబెత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించిన అనంతరం తహశీల్దార్ సునిత మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది యుడిసీ నాగలక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్,జూనియర్ అసిస్టెంట్ రవీందర్, రమాదేవి,అబ్బాస్, ఆర్.ఏ కర్ణ,సత్యానందం, ధరణి ఆపరేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఫర్ పైతాన్

**టీ మీడియా, సెప్టెంబర్ 21, కొణిజర్ల :**
స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగము మరియు తెలంగాణ ఎకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ వారిచే సంయుక్తంగా "ప్రోగ్రామింగ్ ఎసెన్షియల్ ఫర్ పైతాన్" అనే అంశం మీద మూడు రోజులపాటు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. టాస్క్ రిసోర్స్ పర్సన్ శ్రీ భాను ప్రదీప్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగింది. ప్రస్తుత లీడింగ్లో ఉన్న టెక్నాలజీస్ పైతాన్ ప్రోగ్రాం ప్రాముఖ్యత మీద మూడు రోజులపాటు చాలా విపులంగా ప్రాక్టికల్ వేలు విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు(19-21) సక్సెస్ పూర్తిగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్వహించామని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు పైతాన్ ప్రోగ్రాం అనే లాంగ్వేజ్ మీద
ప్రోగ్రామ్ స్కిల్స్ దాని ప్రాముఖ్యతని నిర్మాణాత్మకంగా పరిశోధనాత్మకంగా నేర్చుకోవడం జరిగిందని, విద్యార్థులు చాలా ఉపయోగపడిందని తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ అయేషా తరుణం వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.





## క్రీడా పోటీలో పమ్మి విద్యార్థులు ఎంపిక...

**టీ మీడియా, సెప్టెంబర్ 21, ముదిగొండ :**
ముదిగొండ మండల స్థాయి పాఠశాల క్రీడాలు బాణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.. ఈ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పమ్మి కోకో క్రీడల్లో మండలంలో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది... జోనల్ స్థాయి క్రీడా పోటీలకు కోకో విభాగం నుండి సమీన, కావ్యశ్రీ , విద్యార్థులు ఎంపికయ్యారని, సీనియర్ కేటగిరీలో రామ్ చరణ్ అభిరామ్, కబ్బడి క్రీడ నుండి సందీప్ జోనల్ స్థాయికి అర్హత సాధించడం జరిగిందని.. ఇందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రామయ్య గారు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించడం జరిగింది...

## వైరా మండల విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**టీ మీడియా,సెప్టెంబర్21,వైరా:**
ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10:00 వరకు 33 కె.వి లైన్ మరమ్మత్తులు కారణంగా వైరా టౌన్, సోమవారం, తాటిపూడి, కోష్టాల, జింకలగూడెం, రెబ్బవరం, గండగలపాడు, లక్ష్మీపురం, ముసలమడుగు, ఖానాపురం, కొండకుడిమ, స్టేజి పినపాక ,సిరిపురం, పూసలపాడు గ్రామాలకు కరెంటు ఉండదు కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వైరా మండల శాఖ వారికి సహకరించగలరు.



## స్వచ్ఛభారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదాం

**- కౌన్సిలర్ మాదినేని సునీత**

**టీ మీడియా,సెప్టెంబర్ 21వైరా:**
వైరా మున్సిపాలిటీ పరి ధిలోని 5 వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం అవార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ శనివారం నాడు చేపట్టారు, ఈ సందర్భంగా వార్డు లో రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించడంతోపాటు డ్రైనేజీలను శు భ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మన ప్రాంతాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని స్వచ్ఛత ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వెంకట్రావు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండ రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ డి మధు సూధన్ నాయక్

**టీ మీడియా, సెప్టెంబర్ 21, ముదిగొండ :**
ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ డి మధు సూధన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు తహశీల్దార్ సునిత తో మాట్లాడుతూ ధరణి స్లాట్లు ,మీసేవ సర్టిఫికెట్లు పెండింగ్ లో ఉండకుండా చూడాలని ఓటర్ ఐడిలు మార్పులు చేర్పులు కొత్త నమోదులు 25వ తారీఖు లోపు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు..

**టి మీడియా,సెప్టెంబర్ 22,పెళ్లి పందిరి : వధువుల వివరాలు**

1)Sakha:వైదికవెలనాడు.Gothram: హరితస. NameSai: Divyasree Surname: Pratha. FatherName Appalanarasimhulu.TimeofBirth11amDate ofBirthDOB:'08082001.PlaceofBirthVisakhapatnam.BirthStar(Padam),RasiUttarabhadra1padam,Meenarasi.Height:5.6.QualificationsBtech.Occupation:SoftwareDesignationAssociatesoftwareEngineer.WorkingLocationVisakhapatnamWhich Technology Azure,dot net developer.Working Model Not applicable.Company Infinite computer solutions India . Mobile No – 1 [ 8985970954 ]Alternative No. [ 8074812879 ]
-------

2)-Name Padma SoumyaSurname: Pachalla.Father Name P N V Sudhakar.Time of Birth 5:45pm.Date of Birth DOB:'11/01/2001.Place of Birth Gudivada.Birth Star.(Padam), Rasi.Aaslesha, Karkaataka.Height ????? [ Height 5.7] Qualifications B.Tech(InformationTechnology).OccupationSoftwareengineerinTCS.Designation System Engineer.Working Location Mumbai.Which Technology NA.Working Model NA.Company Tata consultancy services . Mobile No – 1 [ 9490420637 ]
- - - - - - - - - - - - - - - -

3)NameVENKATASAIVAISHNAVI.Surname:GADEPALLI.FatherNamePrakashsarma.TimeofBirth15.55min.DateofBirthDOB:04.09.2001.PlaceofBirthGuntur.BirthStar(Padam),RasiUttarabhadra1vapadam.Height[Height5'4"or163c.m.].QualificationsB.TechfromCVRCollegeofengineering,Hyderabad.OccupationSoftwareemployee.Designation Full stag developer.Working Location Hyderabad.Which Technology Java.Working Model Na.Mobile No – 1 [ 8985970954 -------------------

4)-Name K sri lakshmi sravyaSurname :Kolachana.Father Name Suryanarayana.Time of Birth 5.25 AM.Date of Birth DOB:07.05.2000.Place of Birth Vishakhapatanam.Birth Star(Padam), Rasi.Mrugasira-3.Height[5.4].QualificationsBTech,PGdiplomainAIandML.Job/OccupationSWE.NATIONALPAYMENTSCORPORATIONOFINDIADesignation SWE.Working Location HyderabadWhich Technology AI and MLWorking Model Not applicable.Mobile No – 1 [ 97046 36825, ]
- - - - - - - - - - - -

5)-Name Lakshmi SahithiSurname :Prava.Father Name P V Siva Rama KrishnaMother.NameP Sailaja.Time of Birth 5.05AM.Date of Birth DOB:26/06/2000.Place of Birth Rajahmundry.Birth Star(Padam), Rasi.Reavathi, 2va padam.Height 5 feet 5 inches ].Qualifications B tech ECE from CBIT Hyderabad.Occupation Latent View Analytical companyDesignation Data AnalystWorking Location Chennai, 8 lakhs packgeWhich Technology Software.Mobile No – 1 [ 9885836248 ].
-----------------

6)-Name Lakshmi Ananya,Surname :VemuFather Name Sesha Talpa Sai Vemu.Time of Birth 2.50pm.Date of Birth DOB:25-12-2000.Place of Birth Tenali.Birth Star.(Padam), Rasi.Moola.Height ????? [ 5 feet 7 1/2 inch ].Qualifications BTech.Occupation Analyst. DesignationBusinessAnalyst.WorkingLocationHyderabad.Which Technology Middleware Technology.Working Model NA.Company Deloitte USI. Mobile No : 8 9 3 9 7 6 0 4 3 8
----------------

7)-Name SANDHYA ANAGHASurname: DARBHA,Father Name Nageswararao MotherName: SrivalliTime of Birth 6.52pm,Date of Birth DOB:29.9.2000. Place of Birth VijayawadaBirth Star(Padam), Rasi.Chitta _ 4th padam.Height [ 5.2"to 5.3.Qualifications Btech CSE.Occupation SWE,Designation Swe,Working Location Pune,Which Technology Dot net.Working Model NNot applicable,Company IBM. Mobile No : 9866210946 .
--------------

8)-Name Naga sai saranyaSurname :Machavolu.Father Name Vivekanand Machavolu.Time of Birth 3:40 AMDate of Birth DOB:24/06/2000Place of Birth NelloreBirth Star(Padam), RasiPoorvabhadra 3rd padam.Height , 5'2" Qualifications Bsc, MBA(HR).Job / Occupation Still studying.Designation StudentWorking Location HyderabadWhich Technology None Working Model NoneCompany None.
-------------------

9)-Name Manikya Padma Sahithi. Surname :Gutala.Father Name Satya narayana Murthy.Time of Birth 10:10pm. Date of Birth DOB:03/01/2000 ( Jan 1st).Place of Birth Rajahmundry.Birth Star(Padam), Rasi.Anuradha, 4th Padam, Vruschika Rasi.Height ????? [ 5.1 ].Qualifications B.Tech (CSE).Job / Occupation Software Employee Designation Senior Analyst. Working Location Hyderabad.Which Technology Azure Data EngineeringWorking ModelCompany Accenture.

TMEDIA PELLIPANDHIRI
22,SEP 2024,:Bride Groom

-----------------------------

1)Name: Vivek Mohan MGothram: Koundinyasa; Rashi*: MakaraNakshathram*: Dhanista; Padam*: 2 padam; Time* : 6:29 am ; Place of birth*: Suryapet; D.O.B*: 01.July.1991 ;Height: 5.6Complexion: chamnchayaQualification: M.B.Acurrent Company*. DSS+Next co. - CES (team lead) joining on 11th September 202Previouslyworked in Wipro, factset & Franklin Templeton indiaPlace of Work*: Hyd.Salary*: 15L PAFather*: M Mohana charyulu; Mother*: LathaSisters*: 2. Elder n YoungerElder Married ( works in wells Fargo)Younger*: married ( works in Franklin TempletonPerm.Add* Bachupally Hyderabad (own house)Cont*. Mohana charyulu Cell no*.9666926796, 9533637373Habits:Nosmoking,Nodrinking.Property:3bhknewflatinApartment240yardsopenplotinIbrahimpatnam, hyd.

-------------------------

2)-Surname: THIRTHALAGothram: Kaasyapasa gothramDob: 22-09-1990Tob: 5:30pmPob : HuzurnagarNakshatram: Swathi Height. :5.4Colour.: WhiteQualification: BscOccupation. : System administratoGenpact Hyderabad.Salary. :5 lacks per annumFather name :. T.shankarmMother name :T.LakshmiOnebrother Address: PLOT NO 25, ROAD NO 2, Brindavan colony, ALMASGUDA, HYDERABAD. ----------------------------------------------

3)- Sakha :6000,Gotram :Koudinasya ,Star :Bharani,Peru :Sairamana , Height : '5.6',Color :Fair,Edu :Btech(Ece),Job Manage,rCurrent Job Location :




Innova Sources begumpet ,Hyderabad ,Salary : 7 lakhs per annum,Residence: Flat No.102, Bhavika Heights, Paparayudu Nagar, Kukatpally, Hyderabad-500072.Parents :. Father, K.NarsimhaRao (Retired Gazetted officer) Mother, Subhadra Devi contactNos:8317652463Requirements : Any degree Subsect Bar OR No bar ,No barLocation choice of Required Bride / Groom , Bride Ap and Telangana.

---------------

4)NAME:KPRKrishnaChaitanya(Divorce),INTIPERU:._Kondapalli,SAKA:Niyogi,GOTHRAM:Srivastasa,STAR:.Uttaraphalguni2.DOB:14121987,POB:Khammam,TOB:2.46AM,HEIGHT:5.7,COLOUR:Fair,EDU:.*MTech,JOB:AVP(DevLead)atDBS(DevelopmentBankofSingapore),Gachibowli,HydHABITS:SALARY:33LPerAnnumPARENTS:.Father: KI Kantha Rao Kondapalli,RTDGovt.Teacher,Mother:KSailajaPegallapati,HomeMaker,SIBLINGS:1sister(Married)REQUIREMENTS:.Any saka,CONTACT:_M: 7013766902,F: 9490093247, YELLAPRAGADA'S .

---------

5) NAME:C.H.S BHARATH CHANDRA DOB:5-11-1992,COMPLEXION:FAIR, HIGHT:5.4, STAR:SHATABHISHA, RASI:KUMBHA, JOBA;PUJARI, EDUCTION:INTER, GOTRAM: KASYAPASA,(NIYOGI),MOTHER:BHANUMATHI, ADRESS:1-28, AVANTHIPURAM, MIRYALAGUDA, NALGONDA DIST, CONTACT NO: 8897684452.

-----------------------

6)- Name : V SasikanthDate of birth : 09-09-1982Time of birth : 6 am Place of birth: JaggayyapetaFather name : V Vidyasagar RaoMother name : V. PadmavathiGothram : KoundinyasaJob details : Pujari ( Mukthyala Kotilingala dev-asthanam) Jaggayyapeta Siblings : 2 brothers (Elder) settled Contact number : 9848204059.

--------------------

7)- Name :Puneeth Sharma Bandapelli Date of Birth: 11-01-1990Time of birth: 3.55 AM Place of birth: JagitialSect: BrahminGothram: KoundinyasaStar:PunarvasuPadam:1Hight 5'10Complextion Fair WhiteFather’s Name: Prasad SharmaMother's Name :ManoramaQualifications M.TECHJob details: Project Lead in Cognizant Hyderabad Siblings:1 Elder brother working as software engineer unmarried.Requirements: looking for bride from nice familyContact Number:9399953004

.---------------------

8)- Gothram: Bharadwajasa, Sect & Sub Sect: Aruvela Niyyogi,Name: Boyanapalli Vasista Kumar Dob: 05-2-1994, Pob: Hyderabad, Birth Star & Paadam:Anuradha, Height:5’9, Education: MS (Italy), SAP (Germany), Job details: Software Engineer atItaly, Salary : Later , Father's Name: BSivaPrasad,Occupation:Advocate,NoofSiblings:1Younger Brother , MS from Germany, Contact Phone No: 9391137379 (Father), 9885646115 (Attatha) Req: Engineering Graduate willing to move to Europe

## సర్వర్ డౌన్

మొదటిపేజీ తరువాయి

మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి? అని వారి ఫోన్లకు మెస్సేజ్ వస్తే మాత్రం డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు. కానీ, చాలా మందికి మెస్సేజ్ లు కావటం లేదని ఏ ధ్రువీకరణ పత్రమైన 50 నుండి 100 రూపాయల వరకు తీసుకుంటున్నారు. దీంతో బాధితులు మళ్లీ చెల్లించి దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయినా సర్వర్ సమస్యతో తరచూ రిజెక్ట్ కావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

**అత్యవసరం ఉన్నవారికి ఇబ్బందులే..**

బర్త్, ఇన్కమ్, క్యాస్ట్ తదితర సర్టిఫికెట్లు అత్యవసరంగా ఉన్నవారికి సమస్యలు తలెత్తుతున్నాయి. జిల్లాలోని మీసేవ కేంద్రాల ద్వారా దాదాపు 350 రకాల సేవలు అందిస్తుండగా, సుమారు 20 రకాలకు సంబంధించి సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో ఎక్కువగా సర్టిఫికెట్లకు సంబంధించినవే కావడంతో అవి సకాలంలో అందక ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో దాదాపు 4 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తెలిసింది.

**ధరణి దరఖాస్తులు సైతం..**

భూ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఏవైనా సమస్యలుంటే పరిష్కా రానికి ధరణిలో కొన్ని మార్పులు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆ చట్టానికి సంబంధించి ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో దరఖాస్తు లు స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే, ధరణి దరఖాస్తులు ఒక సమయంలో స్వీకరిస్తున్నారని, మరో సమయంలో స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. దీంతో రైతులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.